TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 132 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.06.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టకండి

వరంగల్ :అమృత్ తెలంగాణ: మార్చి 31లోపు వరంగల్ ఎయిర్‌పోర్టుతోపాటు అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ, ఔటర్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన 'ప్రజాపాలన విజయోత్సవ సభ'లో సీఎం పాల్గొని రూ.530.50 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో హైదరాబాద్ తరువాత రెండో నగరమైన వరంగల్‌ను రాజధాని స్థాయిలో అభివృద్ధి చేయడానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు.

డిసెంబర్ చివరి వారంలోపు మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణ పూర్తి చేసి మార్చి 31లోపు పనులు ప్రారంభిస్తామన్నారు. 2004లో వైఎస్ సీఎంగా ఉచిత విద్యుత్ పథకంపై తొలి సంతకం పెట్టారని గుర్తుచేశారు. రూ.1,200 కోట్లు పాత బాకీలను మాఫీ చేసి నాడు రైతులపై ఉన్న క్రిమినల్ కేసులను కూడా మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ వరుసగా మూడోసారి ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఒకే పంటలో రాష్ట్రంలో కోటీ 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్రం ప్రతియేటా రూ.13 వేల కోట్ల ఆర్థిక భారం పడుతున్నా ప్రతి పేదవాడికి సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు.

'డబుల్' ఇండ్లు ఇవ్వని కేసీఆర్ ప్రభుత్వం

2014లో తెలంగాణ రాష్ట్రం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డా కేసీఆర్ హయాంలో రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని సీఎం విమర్శించారు. నర్సంపేట నియోజక వర్గంలో ఎవరికన్నా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇవ్వలేదంటూ ప్రజలు గొంతెత్తారు. తాము ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామని చెప్పుకుంటూ ధైర్యంగా ఓట్లడుగు తున్నామన్నారు. వరంగల్‌లో గుడిసెలుండవంటూ గత పాలకులు ఉన్న గుడిసెలను కూలకొట్టి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని, కల్లు తెచ్చి, కోడి కోసుకొని దావత్ చేసుకుందామని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామని, వచ్చే ఏప్రిల్‌లో మరో 3,500 ఇండ్లను ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు.

ఆర్థిక భరోసా ఇచ్చేలా మహిళలకు రుణాలు

మహిళలకు రూ.25,500 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ ప్రయివేటు బస్సులు.. మహిళా సంఘాలకే ఇచ్చి కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయబోతున్నామని తెలిపారు. చదువే మీ జీవితాలను మారుస్తుందని, మీ బిడ్డలను బాగా చదివించండని మహిళలకు పిలుపునిచ్చారు. పిల్లలు ఆ చదువు చదువుకోవడానికి అన్ని వసతులు కల్పిస్తానన్నారు. అలాగే, రాష్ట్రంలో కోటీ మంది మహిళలకు చీరెలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 65 లక్షల చీరెలను స్వయం సహాయక సంఘాల సభ్యులకు పంపిణీ చేసినట్టు చెప్పారు.




మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఆడబిడ్డకు చీరెల పంపిణీ చేస్తామన్నారు. 'మెప్మా' ద్వారా ఈ కార్యక్రమం నగరాలు, పట్టణాల్లోనూ నిర్వహిస్తామని తెలిపారు. రేవంతన్న పెట్టిన చీరెతో ప్రతి ఆడబిడ్డా సారె పండుగ జరుపుకోవాలని, ఈ బాధ్యతను మంత్రులు సురేఖ, సీతక్క తీసుకోవాలన్నారు. సీఎం సభా వేదిక నుంచే రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఎవరికన్నా చీరె రాలేదని తెలియచేస్తే తానే స్వయంగా చీరె పంపుతానని స్పష్టంచేశారు.

హాఫ్‌కో.. ఫుల్లుకో ఓట్లు అమ్ముకోవద్దు

హాఫ్‌కో, ఫుల్లుకో ఓట్లు అమ్ముకోవద్దని, ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టకుండా.. ప్రజల మనస్సు గెలుచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు రిఫరెండెమ్ అని మాట్లాడితే.. అక్కడి ప్రజలు ఆయన్ను బండ కేసి కొట్టి బొందపెట్టారన్నారు. అయినా సిగ్గులేక మళ్లీ తిరుగుతున్నాడ న్నారు. తాను ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రధాని, కేంద్ర మంత్రుల వద్దకు ఎన్నిసార్లయినా తిరుగుతానని, తనకు వయస్సుందని తెలిపారు. పదేండ్లపాటు నియామకాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 61,379 మందికి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశామన్నారు. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పోటీపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని యువతకు పిలుపుని చ్చారు. మేడారంలో కొత్త సంవత్సరంలో సమ్మక్క- సారలమ్మ జాతరకు వస్తానన్నారు.

మేడారంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ రాంచందర్‌నాయక్, ప్రభుత్వ సలహదారు వేం నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మెన్ ఎండీ రియాజ్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, మురళీనాయక్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్, లకావత్ ధనవంతి, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో చివరి విడత లో నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలైనట్టు తెలుస్తున్నది. నామినేషన్ల దాఖలు శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘానికి పూర్తి వివరాలు అందలేదు. విశ్వసనీయ సమాచారం సర్పంచ్ స్థానానికి పది వేలకుపైగా, వార్డు స్థానాలకు 50 వేలకుపైగా నామినేషన్లు దాఖ లైనట్టు తెలిసింది. మూడో విడత లో రాష్ట్రవ్యాప్తంగా 4,158 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం వరకు సర్పంచ్ స్థానానికి 9,870 మంది అభ్యర్థులు నామి నేషన్లను దాఖలు చేశారు. మూడో విడతలో 36,442 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం వరకు 28,042 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పంచాయతీ ఎన్నికల్లో రెండో విడతలో 4332 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. నాలుగు గ్రామ పంచాయతీల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 4328 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానానికి 21,035 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

రెండో విడతలో 38,342 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగు తున్నాయి. అయితే 88 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో 38,253 వార్డు స్థానాలకు 88,951 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. రెండో విడతలో నామినేషన్ల ఉపసంహరణ కు శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువున్నది. అదేరోజు సాయంత్రం రెండో విడతలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. మూడో విడతకు సంబంధించి శనివారం నామినేషన్లను పరిశీలిస్తారు. ఈనెల తొమ్మిదో తేదీన ఉపసంహరణకు అవకాశ మున్నది. అదేరోజు బరిలో ఉన్న అభ్యర్థుల వివరా లను ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. రాష్ట్రంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 11న జరగనున్నాయి. 189 మండలాల్లోని 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డు స్థానాలకు ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుంది. మొదటి విడతలో 395 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,836 గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు 13,127 మంది బరిలో ఉన్నారు. 37,440 వార్డు స్థానాలుంటే 149కి నామినేషన్లు దాఖలు కాలేదు. 9,331 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 27,960 వార్డుల్లో 67,893 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## లోక్‌సభలో చరిత్ర సృష్టించిన ఎంపీ డా. కడియం కావ్య

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రెండు కీలక ప్రయివేటు బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు, కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని మొదటి బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.




ఇక రెండో ప్రయివేటు బిల్లులో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితిలో ఉన్న స్త్రీలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం, ఆధార వేతనాలు, గృహ భద్రత, సామాజిక సంక్షేమ చర్యలు తక్షణం అందేలా ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా, మహిళా సాధికారత దిశగా ఇది మరొక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. వరంగల్ ఎంపీ ప్రవేశపెట్టిన ఈ బిల్లులు దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉండనున్నాయని మహిళ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది..
## పల్లెలకు మంచి రోజులు వస్తాయి : కేసీఆర్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అన్ని కాలాలు అనుకూలంగా ఉండవని, కష్టాలకు వెరవకుండా పనిచేయాలని కార్యకర్తలకు మాజీ సీఎం కేసీఆర్ సూచించారు. తాను దత్తత తీసుకున్న ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాల్లో ఏకగ్రీవమైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆయనను కలిశారు. బీఆర్ఎస్ అధినేత వారిని సత్కరించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ 'మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది. పల్లెలకు మంచి రోజులు వస్తాయి.

అప్పటిదాకా అధైర్యపడకుండా ముందుకు నడవాలి' అని చెప్పారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ప్రజా విజయోత్సవలలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ?260 కోట్ల ఆదిలాబాద్ అభివృద్ధి పనులను ప్రారంభించారు, వాటిలో స్వయం సహాయక సంఘాల రుణాలు, పాఠశాలల అప్‌గ్రేడ్‌లు, పోలీసు గృహాలు మరియు కొత్త సబ్‌స్టేషన్ ఉన్నాయి.

## సిరీస్ ఫ్యాక్టరీ భూముల్నిరెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆరే

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది మాజీ మంత్రి కే తారకరమారావే అని రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండ్రి ముఖ్యమంత్రిగా, కేటీఆర్ పురపాలకశాఖ మంత్రిగా రాష్ట్రంలోని వేల ఎకరాల భూముల్ని ధారాదత్తం చేశారని విమర్శించారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బీఆర్ఎస్ పాలనలో వచ్చినవేననీ, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేసిన విషయాల్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. చివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఔటర్ రింగ్‌రోడ్‌ను కూడా వేలం వేశారని ఆక్షేపించారు. ఆనాడు పురపాలకశాఖ మంత్రిగా కేటీఆర్ ఎవరి దగ్గర ఎన్నెన్ని ముడుపులు తీసుకొని భూములు కన్వర్షన్ చేశారని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్‌బి నగర్‌లో దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పీవీ రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇచ్చిందనీ, అక్కడ కెమికల్ ఫ్యాక్టరీతో భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని ప్రజలు ఆందోళనలు చేశారని తెలిపారు. ఆ కెమికల్ ఇండిస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా బీఆర్ఎస్ హయాంలో మార్పు చేశారని వివరించారు. దీన్ని ఏ పాలసీ ప్రకారం మార్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఐడిపిఎల్ భూముల్ని కూడా ఇదే విధంగా చేశారని గుర్తుచేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కడుపునిండా విషమేననీ, ఆయన ఆలోచనలూ విషపూరితమేనని విమర్శించారు. హిల్ట్ పాలసీపై బీజేపీ, బీఆర్ఎస్‌ది ఒకే డ్రామా అనీ, స్క్రిప్ట్ ఒకరు రాస్తే, డెలివరీ మరొకరు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# సర్పంచ్ పదవి బరిలో సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి

## SJWHRC రాష్ట్రస్థాయి పదవికి రాజీనామా: రాజీనామాను ఆమోదించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్



నామినేషన్ పత్రాన్ని స్వీకరిస్తున్న అధికారులు



గ్రామ ప్రథమ పౌరుడు బరిలో సాప పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ డిసెంబర్ 5 అమృత్ తెలంగాణ కుబీర్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి నామినేషన్ వేశాడు. అంతకు ముందు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ పదవికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలో నిల్చున్నారు. ఈ సందర్భంగా సాప పండరి మాట్లాడుతూ ఆర్గనైజేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కుబీర్ మండల ప్రతినిధిగా ఎన్నుకొని, రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి సమాజానికి సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. తమ గ్రామంలోని పలు కీలక సమస్యలను పరిష్కరించాలనే ఆలోచనతో, పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలబడాలని ఉద్దేశంతో పదవికి పోటీ చేస్తున్నట్టు తెలియజేశారు. తన రాజీనామాను నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆమోదం తెలపడంతో ఆర్గనైజేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. తనకు సర్పంచ్ గా ప్రతిపాదకు నిలిచిన చిలుక గజేందర్ కు, భామని శేఖర్, మేర సతీష్, శివాయి సరిత,దనవరి సాయినాథ్, లంబడి విశ్వనాథ్, బంజ పాపన్న,దనవరి దత్తాత్రి గ్రామస్తులకు ధన్యవాదములు తెలియజేశారు

# నిరుపేదల ఆకలి తీర్చిన ఆంజనేయులు



నిరుపేదలకు అన్నదానం చేస్తున్న ఆంజనేయులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 5 అమృత్ తెలంగాణ శుక్రవారం ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామంలోని దాదాపు 110 మంది నిరుపేదలకు మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు అన్నదానం చేయడం జరిగింది

# ఏకగ్రీవ సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 05: జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ , ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డుతో పాటు 6 వార్డు మెంబర్స్ ఏకగ్రీవంగ జరిగిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి , ఉప సర్పంచ్ దుమల సుమన్ , వార్డు మెంబర్స్ ఇమ్మడి విజయ్ , బాలుసాని విజయ , బాలుసాని స్వరూప , కోల రాజిరెడ్డి , బొమ్మేన రాజేందర్ అందరిని శాలువతో సన్మానించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి ,మాట్లాడుతూ..జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా నిలిచి ఆదర్శంగా నిలిచిందని అన్నారు సర్పంచ్ వనిత ఆనంద్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరూ కూడా ఐక్యమత్యంతోని కుల మతాలకు అతీతంగా గ్రామాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని యొక్క భావనతోని నిర్ణయం తీసుకోవడం అభినందనీయం చర్లపల్లి గ్రామం నాకు ముందు నుండి కూడా అత్యంత సన్నిహితమైన గ్రామం లో జగిత్యాల ఎక్స్టెన్షన్ అభివృద్ధి అంతా చల్లపల్లి గ్రామంలోని కనబడుతుంది,గతంలోనే జగిత్యాల నుండి కండ్లపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం చేసుకోవడం అక్కడ కావాల్సిన సామూహిక భవనాలు త్రాగునీరు సదుపాయం కానీ అన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది,భవిష్యత్తులో జాతీయ రహదారి కూడా మన గ్రామం నుండి వస్తుంది జాతీయ రహదారి తోని మనకు రైతులకు ఇబ్బంది లేకుండా సైడ్స్ కు సర్వీస్ రోడ్స్ వస్తాయి హైవే ఎత్తు పైన ఉ ంటుంది భవిష్యత్తులో చర్లపల్లి గ్రామం పూర్తి అర్బనైజేషన్ చేసి అభివృద్ధి కొరకు అవకాశాలు మెరుగు అవుతాయి చల్లపల్లి గ్రామంలో మొత్తం రైతు కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు రాబోయే కాలం లోపల వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావడం దాంతో పాటుగా రైతాంగం వ్యవసాయంపై ఆధారపడే రైతు కూలీల కానీ అందరికీ కూడా ఉపాధి మెరుగయ్యే అవకాశం ఉంటుంది,చర్లపల్లి గ్రామం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకునే విధంగా అందరూ కూడా కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది గ్రామ అభివృద్ధికి కావల్సిన అటువంటి మౌలిక సదుపాయాల కల్పనలో చల్లపల్లి గ్రామానికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తాను గ్రామ అభివృద్ధి కొరకు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చినా తప్పకుండా మీతో ముందుకు వెళ్లడం జరుగుతుంది

# బీసీ రాజ్యాధికారం కోసం సాయి ఈశ్వర చారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టిఆర్పి నాయకులు.



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 05: పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు పెట్రోలు పోసుకోని ఆత్మహత్యయత్నం చేసి నేడు మృతి చెందిన సాయి ఈశ్వర చారి అనే యువకుని పట్ల,దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. నాడు తెలంగాణ కోసం అసువులు బాసిన శ్రీకాంత్ చారిని గుర్తు చేస్తూ, బిసి రాజ్యాధికార కోసం అహర్నిశలు పరితపించే బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి మృతి చెందడం దురదృష్టకరం అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించే వరకు పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# పెన్షన్ ఎందుకు పెంచరు వికలాంగుల సంక్షేమ సహాయ సంఘం డిమాండ్



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ భైంసా పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం ముందర దివ్యాంగుల దినోత్సవం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల కు వెంటనే పెన్షన్ పెంచాలని,సరైన సమయానికి పెన్షన్ ఇవ్వాలని,సదరం క్యాంప్ భైంసా ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వహించాలని, అన్ని రకాలుగా సంక్షేమ పతకాల్లో అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు బురుగులరాజు,కార్యదర్శి భోజరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి సంబరాలుచేసుకున్నారు.అదేవిధంగా ఎల్వి ప్రసాద్ ఐ కేర్ అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ సాయన్న,బాబు గుడ్డి వారికి నడవడానికి చేతి కర్రలు ఉచితంగా పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలోనర్సారెడ్డి,లక్ష్మి,జనార్దన్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి కన్సాలిటేటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకు అధికారులు సేవా దృక్పథంతో పనిచేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వ్యయ పరిశీలకులు ఎల్. విజయ అభ్యర్థులకు సూచించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు గాదిగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాలలో వ్యయ పరిశీలకులు ఎల్. విజయ పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ, పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని తెలిపారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి అభ్యర్థులకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆమె పేర్కొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం భైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎంపీడీఓ నీరజ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలు :జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకల్లో బాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని NCC క్యాడెట్లకు కలెక్టర్ తన వంతు విరాళాలన్నీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే దేశ భక్తి, సేవాభావం అలవర్చుకోవాలని, దేశ రక్షణకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయార్థం ఎన్.సి.సి. క్యాడెట్స్ ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించాలని సూచించారు. శత్రు దేశాల నుండి రక్షణన కల్పిస్తున్న మన సైనికులకు ఎంత విరాళాలు అందజేసిన తక్కువేనని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. 5 ఎన్.సి.సి. క్యాడెట్ జట్లు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాలు, అనుభంద సంస్థలు, దుకాణాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పౌరుల చొక్కాలకు స్టిక్కర్లు అతికించి విరాళాలు సేకరించి సైనిక సంక్షేమ సహాయ నిధి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా NCC క్యాడెట్ లను కలెక్టర్ అభినందించారు. ఉదార దాతలు తరువాత రోజులలో సైతం డి.డి. లేదా చెక్కు ద్వారా "డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, హైదరాబాద్–82," గారి పేరున జమచేయవచ్చని తెలిపారు. 80G (s) (vi) సెక్షన్ 1961 ఆదాయ చట్టం ప్రకారం సహాయ నిధి మొత్తానికి పన్ను మినహాయింపు ఉంటుందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి బి. స్రవంతి (ఇంచార్జ్), మాజీ సైనికులు శంకర్ దాస్, దేవన్న, అశోక్, ఎస్.సి.సి. క్యాడెట్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాయల్ శంకర్ పాగల్ మాటలకు మాజీ మంత్రి జోగు రామన్న కౌంటర్ దమ్ముంటే చర్చకు రా..

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పాయల్ శంకర్ ఫ్రస్టేషన్ తారాస్థాయికి చేరింది. అప్పులపై తప్పుడు లెక్కలను సాక్ష్యాలతో సహా బయటపెట్టే సరికి మైండ్ బ్లాక్ అయినట్లు ఉంది. రేవంత్ రెడ్డి పాయల్ శంకర్ అక్రమ సంబంధం గురించి బీజేపీ అధిష్టానం మెట్టికాయలు వేసేసరికి పిచ్చి పరాకాష్టకు చేరింది. బీజేపీ ఓట్లతో గెలిచి కాంగ్రెస్ పార్టీకి ఊడిగం చేయడం నికార్సైన బీజేపీ కార్యకర్తలను మోసం చేయడమే.. నీ లాగా స్థాయి దిగజార్చుకొని వ్యక్తిగత విమర్శలు నేను చేయను. కొత్తగా ఎమ్మెల్యే అయినవ్ రాజకీయాల్లో ఆవేశం పనికిరాదు పాయల్ ఆవేశంతో మాట్లాడితే మొదటికే మోసం వస్తుంది. నా వ్యక్తిత్వం ఆదిలాబాద్ ప్రజలకు అందరికీ తెలుసు.. నీ లాగా బ్రోకర్ మాటలు నేను మాట్లాడాను. అప్పులపై నువ్వు మాట్లాడింది తప్పు అని నిరూపించడానికి నేను ఎక్కడికైనా వస్తా.. దమ్ముంటే చర్చకు రా.. సీసీఐ ను ప్రైవేటుపరం చేసే కుట్రలను బరాబర్ బహిర్గతం చేస్తాం.. తప్పుడు మాటలను తిప్పికొడుతాం..

# కాంగ్రెస్‌లో చేరిన మరో ఏకగ్రీవ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని కొరిటికల్ (కే) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం భీం రావు, ఉప సర్పంచ్ కటారే నూర్ సింగ్‌లు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల అభివృద్ధి బాధ్యతను తాను నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే 10 లక్షలుతో పాటు, తనకు లభించే నిధుల ద్వారా మరో 10 లక్షలు మంజూరు చేస్తానని వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, అర్క సీతారాం పటేల్, సిడం జనార్ధన్, ఆత్రం చిత్రు, మహాదు కరోబారి నాయకులు ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, మాజీ ఉప సర్పంచ్ సాబ్లే నూర్ సింగ్, పవర్ విఠల్, సాబ్లే కార్తర్ సింగ్, జట్వే షేర్ సింగ్, అర్క అనిల్, గోతి గణేష్ తదితరులు ఉన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో స్టేజ్ - 2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

## శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్- 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశం హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ మొదట విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని స్టేజి -2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని, ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడంతోపాటు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఫలితాలు T–పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. నిర్ణిత ప్రొఫార్మాల ప్రకారం పత్రాలను 3 కవర్ లలో నింపి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 10 వ తేదీన పోలింగ్ కేంద్రానికి చేరుకుని 11వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి వార్డుల వారిగా కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. చివరగా సర్పంచ్ ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని తెలిపారు. సర్పంచ్ బ్యాలట్ గులాబీరంగుతో, వార్డు మెంబర్ బ్యాలట్ తెలుపు రంగుతో ముద్రించడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. మొదటి విడతలో 32 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, స్టేజ్– టు అధికారులు ఈ ప్రకియ చేపట్టే అవసరం లేదని తెలిపారు. మొదటి విడత గ్రామా పంచాయితి ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి రేపటి నుండి 8 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఆయా ఫెలిసిటేషన్ కేంద్రాల్లో ఫారం –14 నింపి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

## సోషల్ మీడియా జాగ్రత్తలు, డిజిటల్ అరెస్ట్ మోసాలపై విద్యార్థులకు సూచనలు

## సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లాలోని సోన్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, భరోసా ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ వివిధ అంశాలపై సూచనలు అందించారు .సైబర్ మోసాలు జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాల్సిన విధానం, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, మరియు ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌కు రోజూ నమోదు అవుతున్న కాల్స్ సంఖ్య గురించి వివరించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ మోసాల ద్వారా ప్రజలు కోల్పోతున్న డబ్బు, జాగ్రత్తలు తీసుకోకపోతే జరిగే నష్టాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫోన్ ద్వారా ఫేక్ అధికారుల పేరుతో భయపెట్టే దందాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం చివరిలో విద్యార్థులతో కలిసి "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ నోడల్ ఆఫీసర్ రవీందర్ నాయక్, షీ టీమ్ ఎస్ఐ సుమాంజలి, సోన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, షి టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహంలో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: బాల్య వివాహంలో పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ష్యూర్ ఎన్జీవో సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి పండితులు, మౌలానా, పాస్టర్లు హాజరయ్యారు. ముందుగా జిల్లా బాలల సంరక్షణ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకై జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహ నిషేధ చట్టం– 2006 పై అందరికీ అవగాహన ఉన్నప్పటికీ బాల్యవివాహాలు నేటికి జరగడం బాధాకరమన్నారు. బాల్య వివాహాల్లో పాల్గొన్న వారందరిపై ఎఫైర్ నమోదు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారి భవిష్యత్తు తో పాటు పుట్టబోయే పిల్లల ఆరోగ్యం పడవుతుందని, బాల్య వివాహాల నిర్మూలనపై ముహూర్తాల సమయంలో, ఆయా పూజ కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఆర్థిక సమస్యలతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని, చదివే వయసులో పెళ్లిళ్లు చేయవద్దని వారి పేదరికాన్ని జయించి ఉన్నతస్థాయిలో స్థిరపడ్డ విజయగాథలతో తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని తమ దగ్గరకు వస్తే ముందుగా అన్ని విద్యారత పత్రాలు చూడాలని సూచించారు. ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ముద్రించిన బాల్య వివాహం చట్టపరమైన నేరంహెచ్చరిక వాల్ పోస్టర్లను సంబంధిత మత పెద్దలతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.అనంతరం మత పెద్దలు, ఎన్జీవో ప్రతినిధులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా సంక్షేమ అధికారి కె మిల్కా,జిల్లాబాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, సిడబ్ల్యుసి చైర్మన్ వెంకట్ స్వామి, సభ్యులు సమీర్ ఉల్ల ఖాన్, దశరథ్, డేవిడ్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్,అర్చక సంఘం సభ్యులు,చర్చి పాస్టర్లు,మౌలానా ఖాజీ లు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్,డిసిపియు, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం

## డిసెంబర్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి

## ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు – జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 డిసెంబర్ 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలి



మిర్యాలగూడ అమృత్ తెలంగాణ: నిత్యం ప్రజలకు అందుబాటు నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని ఆలగడప గ్రామంలో సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థి ఆలేటి బిందు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..చదువుకున్న యువకులు విద్యావంతులు యువకులకు ప్రోత్సహించాలని సూచించారు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థి సమాజసేవ కోసం ఆలగడప సర్పంచిగా పోటీ చేస్తుందని ప్రజలు ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆలేటి బిందు గెలిస్తే గ్రామ అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను ఈ ఎన్నికలో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పట్టే రామచంద్రయ్య, నాగేందర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నేల దినోత్సవంపై రైతులకు అవగాహన

భువనగిరి : ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రైతు జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నేల పరిరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ డి శ్రీలత అధ్యక్షత వహించి, మాట్లాడారు. "నేల అనేది కేవలం వ్యవసాయానికి ఆధారం కాదని, ఇది మన జాతి సంపద. నేల ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. రైతులు నేల పరిరక్షణకు, సారవంతానికి పచ్చిరొట్ట ఎరువులు వాడటం, సేంద్రియ పద్ధతులను పాటించడం చాలా ముఖ్యం" అని వివరించారు.

# ఎన్నికల నియమావళి అమలు చేయాలి.

ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకోవాలి
ఎన్నికలు జరుగనున్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ
పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల లోపు నియమాలను పాటించాలి.
ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహించడం చట్టరీత్యా నేరం.
ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు.
స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి గ్రామాలలో బోరిగామా, గుండాల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ.
నిర్భయంగా ప్రతి ఒక్కరు ఒకటుహక్కును వినియోగించుకోవాలని, ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, భరోసా పెంచాలని 2 గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ.
ఇచ్చోడ మండలంలోని బొరిగామ, గుండాల, సిరిచల్మా, అదేగామా - గ్రామాల ప్రజలకు అవగాహన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : రానున్న పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు సాయంత్రం ఇచ్చోడ మండలంలోని పలు సున్నితమైన గ్రామాలైన గుండాల, సిరిచల్మ మరియు బోరిగామా, అడేగామా - బి గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ, ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎవరి బలవంతం ఓటు హక్కు పై ఉండకూడదని తెలిపారు. ఎన్నికల నియమాలను పాటించాలి, ఓటు హక్కు వినియోగంలో ఎవరి ప్రోత్భలం ఉండకూడదని తెలిపారు. బోరిగామా, గుండాల గ్రామాలలో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం, నమ్మకం పెంపొందించడం జరిగింది. ఎన్నికల సమయంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల వద్ద సూచించబడిన నియమాలను పాటించాలని తెలిపారు. గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. డయల్ 100 ద్వారా పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల సభలకు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల అనంతరం టపాకాయలు వెలిగించడం చేయకూడదని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి అని, డబ్బులకు, వస్తువులకు ఓటు హక్కు తో ప్రలోభ పడరాదు అని తెలిపారు. ఎన్నికలలో కేసులు నమోదు చేయబడిన తర్వాత యువత భవిష్యత్తు సక్రమంగా ఉండదని తెలిపారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని బైండవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు గ్రామాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ఓటేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం: కలెక్టర్




బొమ్మలరామారం :అమృత్ తెలంగాణ: నిజాయితీగా ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మంచి సర్పంచ్, వార్డు మెంబర్ లను ఎన్నుకోవాలని, మంచి నాయకుడుని ఎన్నుకోవాలంటే మన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తాము అని ప్రలోభాలకి గురిచేసిన అలాంటి మాయ మాటలు నమ్మొద్దని. మనం ఓటు హక్కుని మద్యానికి, డబ్బులకి అమ్ముకోకుండా మంచి నాయకుడిని ఎన్నుకోవడం కోసం ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశ్రీ విక్రమ్, తాసిల్దార్ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై శ్రీశైలం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా



యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: మాసాయిపేట గ్రామ ప్రజలు అందరూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కళ్లెం జహంగీర్ గౌడ్ అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజలందరికీ మంచినీటి, త్రాగునీరు సౌకర్యం ఉచితంగా కల్పిస్తానని అన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాల కోసం అవసరమయ్యే ఫ్రీజర్, వైకుంఠ రథం, వాటర్ ట్యాంకర్ ఉచితంగా కల్పిస్తానని తెలిపారు. మృతుని కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. నిరుద్యోగ ఆడపడుచుల కోసం నిరంతరం 30 కుట్టుమిషన్లతో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి కోసం కాలానికి అనుగుణంగా పిల్లలకు పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం ఆధునిక పరికరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. మిగిలి ఉన్న గ్రామ దేవతల గుడి నిర్మాణం చేస్తానని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో కూడిన సిసి రోడ్లు పూర్తి చేసి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. నిరంతర బస్తి దావఖాన, గ్రంథాలయం ఏర్పాటు, గౌడ సంఘం వద్ద సర్దాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఆటో స్టాండ్ వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటు, కొండలమ్మ తల్లి కమాన్, వారానికి ఒకరోజు వార్డు సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక



2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!



కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్టు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ



రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చుడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది. రామ్ హీరోగా పూరి జగన్నాధ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది. సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com